A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



సంచిక :01 సంపుటి : 106 ఆదివారం అక్టోబర్ 29 - 2023 పేజీలు 4. వేల :4 /


# వ్యవస్థలను మేనేజ్ చేసి ప్రజల మధ్యకు రాకుండా చంద్రబాబును రిమాండ్లో ఉంచారు.

## –టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ .



ఆంధ్ర ప్రగతి రాజమండ్రి అక్టోబర్ 28: చంద్రబాబునాయుడును జైలులో బంధించి 50రోజులైంది. ఏ తప్పు చేయకపోయినా వ్యవస్థలను మేనేజ్ చేసి ఆయనను ప్రజలమధ్యకు రాకుండా చేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆవేదన వ్యక్తంచేశారు.రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబునాయుడుతో ములాఖత్ అనంతరం యువనేత లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ%ెూ% గతంలో రాజకీయ కక్షసాధింపు చూశాం, ఇప్పుడు వ్యక్తిగత కక్షసాధింపులు ఇప్పుడు చూస్తున్నాం. వ్యక్తిగతకక్షతో జగన్ తోపాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు చంద్రబాబును చంపేస్తామని చెప్పడం ఎపి ప్రజలు చూస్తున్నారు. అనంతపురంలో ఎంపి స్టేట్మెంట్ చూశాం, జైలులోనే చనిపోతారని చెబుతున్నారు. కేసుకు ఎలాంటి సంబంధం లేని మా తల్లిని జైలుకు పంపుతామని మహిళామంత్రి స్టేట్ మెంట్ ఇచ్చారు. వారి స్టేట్ మెంట్లను చూశాక చంద్రబాబు భద్రతపై మాకు సందేహాలు ఉన్నాయి. గత 50రోజులుగా ఒక్క ఆధారమైన ప్రభుత్వం బయటపెట్టిందా? ఇదంతా వ్యవస్థల మేనేజ్ మెంట్ గాక మరేమిటి? ప్రభుత్వం చంద్రబాబుగారిని జైలులో ఉంచడానికి పదేసి కోట్లు లాయర్లకు ఖర్చు పెడుతోంది. ముకుల్ రోహత్గీతో వారంవారం వాయిదాలు అడుగుతూ బెయిల్ రాకుండా జాప్యం చేస్తున్నారు, ప్రభుత్వంలో పిపిలు, ఎజిపిలుగా పనిచేసిన వారు జగన్ కేసులు వింటున్నారు, మాకు సందేహాలు ఉన్నాయి. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో గరిష్టంగా ఒక వ్యక్తి 38రోజులు రిమాండ్ లో ఉన్నారు, ఏ ఆధారం లేకుండా చంద్రబాబునాయుడును 50రోజులుగా రిమాండ్ లో ఉంచడం

**వ్యవస్థల మేనేజ్ మెంట్ కాదా?**

**దమ్ముంటే ఆధారాలు బయటపెట్టండి!**

ఈ ప్రభుత్వానికి చాలెంజ్ చేస్తున్నాం, దమ్ముంటే ఆధారాలు బయటపెట్టండి. అన్నింటికీ సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం. 50రోజులుగా మీరు పీకింది ఏమిటి? స్కిల్ డెవలప్ మెంట్, ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగ్ రోడ్డులో ఒక కొత్త ఆధారమైనా బయటపెట్టారా? స్కిల్ డెవలప్ మెంట్ చైర్మన్ అజయ్ రెడ్డి అన్ని సెంటర్లు నడుస్తున్నాయని చెప్పారు. మొదటినుంచి మేం చంద్రబాబు ఏ తప్పు చేయలేదనే చెబుతున్నాం. మా అకౌంట్లు కూడా ప్రజల మధ్య పెట్టాం, 50రోజులుగా ఏంపీకారని ప్రశ్నిస్తున్నాం. వ్యవస్థలను మేనేజ్ చేసి 15ఏళ్లు సిఎంగా, 15ఏళు ప్రతిపక్షనేతగా పనిచేసిన వ్యక్తిని జైలులో బంధించడం అన్యాయం. మా తల్లి నిజం గెలవాలని ప్రజల్లోకి వెళితే మా తల్లిని కూడా జైలుకు పంపాతామని అనడం వ్యక్తిగత కక్షసాధింపు కాకపోతే మరేమిటి? మాకు గానీ, కుటుంబసభ్యులకు స్కిల్ డెవలప్ మెంట్ లో ఎలాంటి పాత్రలేదు, చంద్రబాబు ఎలాంటి అవినీతి చేయలేదు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టులో 2.13లక్షలమందికి శిక్షణ ఇచ్చింది నిజం, 85వేలమందికి ఉద్యోగాలు ఫైబర్ గ్రిడ్ లో 10లక్షల కనెక్షన్లు ఇచ్చింది నిజం, ఏటా వందకోట్ల టర్నోవర్ చేసే ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టు ఏర్పాటు నిజం. నాలుగేళ్లలో ఒక్కసారి ఐటి రిటర్న్ స్క్రూటినీ జరగలేదు,

**మేం నిజాయితీగా ఉన్నాం.**

**న్యాయపోరాటం కొనసాగిస్తాం**

వ్యవస్థలను మేనేజ్ చేసే మా నాయకుడ్ని బంధిస్తే ఊరుకోం, న్యాయపోరాటం చేస్తాం. 17ఎ పై జడ్జిమెంట్ రిజర్వ్ అయింది ఉంది. రాబోయే రెండువారాల్లో 17ఎపై జడ్జిమెంట్ వస్తుంది, అందుకోసం వేచిచూస్తున్నాం. వ్యవస్థలను మేనేజ్ చేశారుకనుకే చంద్రబాబు జైలులో ఉన్నారు, నేను సూటిగా అడుగుదున్నా, మేనేజ్ చేయకపోతే పదేళ్లుగా లక్షకోట్ల అవినీతి చేసిన జగన్ పదేళ్లుగా బెయిల్ పై ఎలా బయట ఉన్నారు, బాబాయి హత్యకేసులో అవినాష్ ఎలా బయట తిరుగుతన్నారు, సిబిఐ అరెస్టు చేయడానికి వస్తే ఎందుకు అడ్డుకున్నారు? తప్పులు చేసిన, అవినీతినిచేసిన వ్యక్తి రోడ్లపై హాయిగా తిరుగుతాడు, బాబాయిని గొడ్డలితో చంపిన వ్యక్తి రోడ్లపై తిరుగుతాడు, మైనింగ్ దోచేసిన పాపాల పెద్దిరెడ్డి వ్యక్తి బయట ధైర్యంగా తిరుగుతారు, ఇదంతా

**వ్యవస్థలను మేనేజ్ చేయడం గాక మరేమిటి?**

**కంటిడాక్టర్ రిపోర్టు ఎలా మారిపోయింది?**

బాబుగారికి నెలలోగా ఆపరేషన్ చేయాలని ఒక రిపోర్టులో ఉంది, అదే అప్తాల్మాలిజిస్ట్ తొందరేం లేదని మరో రిపోర్టులో ఉంది. 24గంటల్లో ఆప్తాల్మాలజిస్ట్ ఎలా మనసు మార్చుకున్నారు? వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారనడానికి ఇంకా ఎన్ని ఆధారాలు కావాలి? ఈ ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయాం, పరీక్షలపేరుతో ఏం చేస్తుందోనన్న భయం మాలో ఉంది. దక్షిణ భారతదేశంలో ఎన్ఎస్ జి రక్షణలో ఉన్నఒకే ఒక వ్యక్తి చంద్రబాబునాయుడు, ప్రతిపక్షంలో ఉన్నాఆయనకు కేంద్రం ఆయనకు రక్షణ కల్పించింది. చంద్రబాబును చంపుతామని మావోయిస్టులు లేఖ రాశారు, జైలులో డ్రోన్లు ఎగురుతున్నాయి, గంజాయి సరఫరా జరుగుతోంది, ఇంత జరుగుతుంటే భద్రతపై సందేహం ఉండదా? డిఐజి, డిజి, హెూంమంత్రిని సూటిగా ప్రశ్నిస్తున్నా, బాబుగారి విజువల్స్ ఎలా బయటకు వచ్చాయి? దానికి సమాధానం చెప్పమనండి. సీల్డ్ కవర్ ప్రజల్లో పెట్టమనండి.

**అంతా ప్యాలెస్ బ్రోకర్ సజ్జల నేతృత్వంలోనే!**

ప్యాలెస్ బ్రోకర్ నాయకత్వంలోనే అంతా జరుగుతోంది. ఆయన డిజి, డిఐజిలకు ఎలా సమీక్ష చేస్తారు, అందుకే మేం కాల్ డేటా అడుగుదున్నాం, తప్పు చేయకపోతే కాల్ డేట్ ఇవ్వడానికి ఎందుకు భయం? ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారో తెలిసిపోతుందని భయమా? చంద్రబాబు 6కిలోలు బరువుతగ్గిన మాట వాస్తవం, 72 ఉండేవారు, 66కిలోలకు తగ్గారు, ఆయన రెగ్యులర్ గా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటారు, ఆయనకు గుండె సంబంధిత సమస్య ఉన్న మాట వాస్తవం. చంద్రబాబు నాయుడు నంద్యాలలో ప్రజలమధ్య భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఉంటే ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసింది. జైలు అధికారులకు స్వేచ్ఛ ఉన్నట్లుగా కన్పించడం లేదు, మేం ములాఖత్ కు వెళ్లాక అధికారికి పదిసార్లు ఫోన్లు వచ్చాయి. ఈ ప్రభుత్వ పర్యవేక్షణలో మేం వైద్య పరీక్షలకు సిద్ధంగా లేము, మాకు నమ్మకం లేదు. సొంత బాబాయిని చంపినోడు, చెల్లిన మెడబట్టి బయటకు గెంటేసినవాడు ఈ ముఖ్యమంత్రి, ఆయనను ఎలా నమ్ముతాం? గాలియాత్రలు కాదు, ప్రజల గురించి ఆలోచించండి! రాష్ట్రంలో 32లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది, కరువు నెలకొంది, పంట ఎండిపోయింది, సిఎం ఒక్క సమీక్ష చేయరు, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లరు. బస్సు యాత్ర అని గాలితిరుగుడు తిరుగుతున్నారు, ఎందుకు ప్రజలకోసం ఎందుకు ఆలోచించరు? మరోవైపు యువత ఉద్యోగాల్లేక ఇబ్బంది పడుతున్నారు, నిత్యావసర వస్తువుల ధరల గురించి పట్టించుకోరు. నిన్నగాక మొన్న ఆర్టీసి బస్సు వైసిపి నాయకుడికి దారి ఇవ్వలేదని డ్రైవర్ ను నడివీధిలో దాడిచేస్తే ప్రభుత్వం చర్య తీసుకోలేదు. టిడిపి నాయకులపై తప్పుడుకేసులు పెట్టి వేధిస్తున్నారు. దళితులను చంపేస్తున్నారు, ఇవన్నీ ఎవరూ మాట్లాడకూడదు, వారు చెప్పినట్లు వింటేనే బతకనిస్తాం అనేలా ఉంది.

**ఏ ముఖం పెట్టుకొని బస్సు యాత్ర చేస్తారు?**


ఏ ముఖం పెట్టుకుని వైసిపి నాయకులు సామాజిక బస్సు యాత్ర చేస్తారు? డాక్టర్ సుధాకర్ ను సస్పెండ్ చేసి, గుండెపోటు వచ్చేలా చేసింది ఎవరు? దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం కొట్టి చంపిన అనంతబాబు జగన్ పక్కన కూర్చుంటున్నాడు, ఇదా దళితులకు చేసే న్యాయం? దళితులకు రావాల్సిన 27సంక్షేమ పథకాలు రద్దుచేయడమే సామాజిక న్యాయమా? వైసిపి నేతల వేధింపులు తట్టుకోలేక మైనారిటీలకు చెందిన అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది, పలమనేరులో మిస్బాకు టిసి ఇచ్చి పంపించడంతో అవమానంతో ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. అమర్ నాథ్ గౌడ్ తన అక్కను వేధిస్తున్నాడని వైసిపి నేతను కొడుకును అడిగినందుకు పెట్రోల్ పోసి తగులబెట్టారు, ఇదేనా బిసిలకు చేస్తున్న న్యాయం? స్థానిక ఎన్నికల్లో 10శాతం తగ్గించడమే న్యాయమా? ఎసి బస్సుల్లో తిరిగితే అన్యాయం న్యాయం కాదు, నేను చెప్పింది 1శాతమే ఇంకా 99శాతం ఉన్నాయి, అందుకే నల్లబెలూన్లతో నిరసన తెలుపుతున్నాం.

**ఇసుక అవినీతిపై సివిసికి త్వరలో లేఖ**

జగన్ లా మేం పారిపోం, ఆయన ఏనాడైనా ప్రెస్ మీట్ పెట్టారా? వైసిపి నాయకులు, జగన్, ఆయన బ్రోకర్లు, చుట్టుపక్కల ఉన్నవారు జగన్ అవినీతిపరుడు కాదని ఎప్పుడైనా చెప్పారా? వ్యవస్థలను మేనేజ్ చేసి పదేళ్లుగా బెయిల్ పై తిరుగుతున్నారు, ఆ స్థాయిలో మేనేజ్ చేస్తున్నారు. కొంతమంది ఎమ్మెల్యేల అవకతవకలపై ఈడి, ఐటిలకు లేఖలు రాశాను, సిఎజికి రాశాను, ఇసుకపై సివిసికి లేఖ రాయబోతున్నాం. కేంద్రానికి కూడా రాస్తున్నాం. నెల్లూరులో అవినీతిని ప్రశ్నిస్తున్న వారి పార్టీ ఎమ్మెల్యేలనే ఈ ప్రభుత్వం బంధిస్తోంది, వారి పార్టీ ఎమ్మెల్యేలే అవినీతి జరుగుతోందని చెబుతున్నారు, ఇంకేం ఆధారాలు కావాలి? స్కిల్ డెవలప్ మెంట్ లో నేను సిఐడి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాను, నేను ఎక్కడికి పారిపోలేదు. సమాజానికి జగన్ ఏంచేశారు? చంద్రబాబు సైబరాబాద్ తయారుచేశారు, కియా, టిసిఎల్, హెచ్ సిఎల్, ఫ్యాక్స్ కాన్, జోహో వంటి పరిశ్రమలు తెచ్చి లక్షలాదిమందికి ఉద్యోగాలు కల్పించారు

# అందుకే చంద్రబాబుపై ప్రజలు సానుభూతి చూపించడం లేదు: విజయసాయిరెడ్డి

చంద్రబాబు పాపం పండింది కాబట్టే జైల్లో ఉన్నారని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. పక్కా ఆధారాలతో ఆయన అరెస్ట్ అయ్యారని చెప్పారు. చంద్రబాబుకు మోసం, దగా మాత్రమే తెలుసని చెప్పారు. బాబు వల్ల ఆయన వర్గీయులే బాగుపడ్డారని, అందుకే ఆయన పట్ల ప్రజలు సానుభూతి చూపడం లేదని అన్నారు. చంద్రబాబు చరిత్ర ముగిసిపోయిందని చెప్పారు. లోకేశ్ కు నాయకత్వ లక్షణాలు లేవని అన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేయాలని లోకేశ్ చూస్తున్నాడని చెప్పారు. పురందేశ్వరిది నిలకడలేని రాజకీయమని విమర్శించారు. కుటుంబ, సొంత రాజకీయ అజెండాతోనే ఆమె రాజకీయం చేస్తున్నారని అన్నారు. సొంత సామాజిక వర్గం గురించి మాత్రమే ఆమెకు తెలుసని చెప్పారు.



# కేజీ టు పీజీ ఉచిత విద్య

## - రాహుల్ ప్రకటన

ఎన్నికలు వస్తున్నాయంటే చాలు అన్ని రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేందుకు రకరకాల హామీలు ప్రకటిస్తుంటారు. ప్రస్తుతం 5 రాష్ట్రాలకు సంబదించిన ఎన్నికలు నవంబర్ నెలలో జరగబోతున్నాయి.ఈ క్రమంలో కాంగ్రెస్ , బిజెపి పార్టీలు పోటా పోటీగా హామీల వర్షం కురిపిస్తున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.బీడీ ఆకులు సేకరించే వారికి ఏడాది రూ.4 వేలు ఇస్తామని ప్రకటించారు. శనివారం కంకేర్ జిల్లాలోని భానుప్రతాప్‌పూర్‌లో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. గతంలో ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందని రాహుల్ గాంధీ గుర్తుచేశారు. ఈసారి అధికారంలోకి వస్తే.. కేజీ టు పీజీ వరకు ప్రభుత్వ సంస్థల్లో విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తామని చెప్పారు. ఇందుకోసం ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. రాజీవ్ గాంధీ ప్రోత్సాహక యోజన కింద బీడీ ఆకులు సేకరించే వారికి రూ.4వేలు అందిస్తామని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌తో పాటు దేశంలో తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్త కులగణన చేపడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.




# మరో వినూత్న నిరసనకు టిడిపి పిలుపు.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 28: చంద్రబాబు అరెస్టుపై వివిధ రూపాల్లో నిరసనలు చేపడుతున్న తెలుగుదేశం మరో కార్యక్రమానికి సిద్ధమైంది. ఇప్పటికే 'మోత మోగిద్దాం, కాంతితో క్రాంతి, న్యాయానికి సంకెళ్లు, జగనాసుర దహనం' కార్యక్రమాలు చేపట్టిన తెదేపా మరో వినూత్న నిరసనకు పిలుపునిచ్చింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 'అరాచక, చీకటి పాలన సాగిస్తోన్న జగనాసురుడికి కళ్లు తెరిపిద్దాం' పేరిట మరో వినూత్న నిరసనకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి 7 గంటల నుంచి 7.05 మధ్యలో కళ్లకు గంతలు కట్టుకొని ఇళ్ల వద్దే బాల్కనీ, వీధులు, వాకిళ్లలోకి వచ్చి తెదేపా అధినేత చంద్రబాబుకి మద్దతుగా 'నిజం గెలవాలి' అని గట్టిగా నినదించాలని కోరారు. ఈ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేయాలన్నారు.

# నంద్యాలలో నూతనంగా పిఎంజే జ్యువెలర్స్ షోరూం ప్రారంభం.





ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 28:
దక్షిణ భారతదేశమంతా ఎంతగానో ఇష్టపడే ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ పీఎంజే జ్యువెలర్స్ ఆధ్వర్యంలో శనివారం నాడు నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ నందు నూతన పీఎంజే జ్యువెలర్స్ షోరూంను నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ.. నంద్యాలలో పిఎంజే జ్యువెలర్స్ తమ సేవలు ప్రారంభించడం ఈ ప్రాంతానికి పెరుగుతున్న ప్రాముఖ్యతకు నిదర్శనం అన్నారు. పీఎంజె సేవలను మరింత విస్తృత పరచడానికి నంద్యాల పట్టణంలో 31వ పీఎంజే జ్యువెలర్స్ షోరూంను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతిష్టాత్మకంగా నంద్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన పి ఎం జె జ్యువెలరీ స్టోర్ ను ముక్తకంఠంతో స్వాగతిస్తున్నామన్నారు. అదేవిధంగా నంద్యాల జిల్లాలోని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎమ్మెల్సీ ఇస్సాక్ భాష మాట్లాడుతూ.. నంద్యాల ప్రజలకు నాణ్యమైన ఆభరణాలు అందించే ఒక గొప్ప షోరూంను ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. అంతేకాకుండా జ్యువెలర్స్ షోరూం నంద్యాల ప్రాంతానికి ఎంతో మేలు చేస్తుందని నమ్ముతున్నానన్నారు. నంద్యాల నలుమూలలో ఉన్న ఆభరణాల ప్రియులు కచ్చితంగా పీఎంఏ జ్యువెలర్స్ షోరూంను ఒకసారి సందర్శించినట్లయితే ఇష్టపడతారన్నారు. అదేవిధంగా పి ఎం జె జ్యువెలర్స్ బిజినెస్ హెడ్ శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ.. నంద్యాల పట్టణంలో పీఎంజే జ్యువెలర్స్ షోరూంను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. పీఎంజే జ్యువెలర్స్ ఎల్లప్పుడూ నాణ్యత, విశ్వాసం, నైపుణ్యాలను ప్రదర్శిస్తుందన్నారు. ఆభరణాలపై తమకున్న మక్కువను ప్రజలతో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పీఎంజే జ్యువెలర్స్ షోరూం ఆభరణాల ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుందన్నారు. ఇందులో ఆకర్షణీయమైన వజ్రాలు, బంగారం, అత్యంత విలువైన రత్నాభరణాలు ఉన్నాయన్నారు. పి ఎం జె బ్రాండ్ యొక్క గొప్ప వారసత్వం హస్తకళల పట్ల నిబద్ధతను ప్రతిబింబించే విస్తృత శ్రేణి డిజైన్లను కస్టమర్లు పొందవచ్చు అన్నారు. పీఎంజే జ్యువెలర్స్ షోరూమ్ ను అసాధారణమైన ఆభరణాలను కోరుకునే వారికి ఒక గమ్యస్థానంగా ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడి కలెక్షన్స్ సాంప్రదాయం ఆవిష్కరణకు అద్దం పడుతున్నాయని ఫ్యాషన్ ప్రేమికులు పేర్కొంటున్నారు.

# వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూమా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 28:
నంద్యాల పట్టణంలోని దేవనగర్ లో వున్న వాల్మీకి మహర్షి దేవాలయం నందు "శ్రీ వాల్మీకి జయంతి" సందర్భంగా వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసిన నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేశారు.
ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు మినిగే లక్ష్మయ్య,వెంకట నాయుడు,కాశన్న,రవీంద్ర,వెంకటేస్వర్లు,మహేష్ నాయుడు,పరమేష్, చందు,సుధర్ మరియు 27 వార్డ్ కౌన్సిలర్ జైనబీ, కౌన్సిలర్ మహబూబ్ వలి,26 వార్డ్ పల్లె సుబ్బయ్య,కొమ్మ హరి,చిలకల సుబ్బారాయుడు,వాల్మీకి బంధువులు,యువకులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
అదేవిధంగా నంద్యాల మండలం చాపిరేవుల గ్రామ వాల్మీకి సంఘం నాయకులు ఆహ్వానం మేరకు "శ్రీ వాల్మీకి జయంతి" సందర్భంగా గ్రామం లో ఉన్న



వాల్మీకి మహర్షి దేవాలయం లో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసిన నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి .
ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు మినిగే లక్ష్మయ్య,కాశన్న,వెంకటేస్వర్లు,వెంకట నాయుడు,మద్దిలేటి,పాల వెంకటేస్వర్లు,లింగన్న,లక్ష్మీ నారాయణ,కొండన్న,రమణ మరియు నంద్యాల మండల కన్వీనర్ గురునాధ్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మహబూబ్ వలి,గ్రామ నాయకులు సూర్య చంద్ర రెడ్డి,కొమ్మ హరి,చిలకల సుబ్బారాయుడు,వాల్మీకి బంధువులు,చాపిరేవుల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధిక పోషక విలువలను ఇచ్చే రొయ్యలు & చేపల ఫుడ్ ఫెస్టివల్ ను సద్వినియోగం చేసుకోండి.

**-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 28:
అధిక ప్రోటీన్, మినరల్స్, విటమిన్స్ ఇచ్చే రొయ్యలు %ఆ% చేపల ఫుడ్ ఫెస్టివల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్ లో రొయ్యలు %ఆ% చేపల ఫుడ్ ఫెస్టివల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధిక పోషిక విలువల నిచ్చే రొయ్యలు %ఆ% చేపల ఫుడ్ ఫెస్టివల్ ను ఆహార ప్రియులు ఉపయోగించుకోవాలని కోరారు.నవంబర్ 3, 4, 5వ తేదీల్లో కర్నూలు నగరంలోని రావూరి గార్డెన్స్ లో రొయ్యలు %ఆ% చేపల ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తుండగా, ఈ ఉత్సవాన్ని మత్స్య శాఖ, భూమి ఆర్గానిక్‌లతో నిర్వహిస్తోందని, ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. రొయ్యల ఫుడ్ ఫెస్టివల్ లో వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు విరిగిగా పాల్గొని ఫిష్ ఆంధ్రా బ్రాండ్ క్రింద లక్ష నుండి 50 లక్షల వరకు గల యూనిట్లను మరియు కోటి రూపాయల విలువగల అక్వా హబ్ ను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, హౌసింగ్ పీడీ




వెంకటసుబ్బయ్య, జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి జిల్లా మత్స్యశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# బాల అకాడమీ పాఠశాలలో నిర్వహించిన విజ్ఞానాన్ని అందించే ఆకుపచ్చ రంగు ఆక్టివిటీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 28:
బాల అకాడమీ పాఠశాలలో ఆకుపచ్చ రంగు ఆక్టివిటీలో భాగంగా చిన్నారులను పంట పొలాలను సందర్శించడానికి సూర్యనందికి తీసుకెళ్లారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మాట్లాడుతూ ఆకుపచ్చ రంగు శ్రేయస్సును, సంతానోత్పత్తిని, వైద్యశక్తిని ఇనుమడింప చేసే అద్భుత శక్తులను ప్రసాదిస్తుంది. ఆకుపచ్చ రంగు హృదయ చక్రాన్ని సూచిస్తుంది. ఆరోగ్యపరంగా ఆకుపచ్చ రంగు ఎంతో మేలు చేస్తుంది. ఆకుపచ్చ రంగు నుండి వచ్చే కాంతి కిరణాలు కళ్ళకు చలువనిస్తాయి. ఆకుపచ్చ రంగుకు గాయాలను అరికట్టే శక్తి ఉంది. తేలుకాటు, పాము కాటు,కుక్క కోతి వంటి జంతువులు కరవడం వల్ల ఏర్పడే గాయాలకు వేసే పసరు ఆకుపచ్చ రంగులోనే ఉంటుంది. ప్రకృతిలో పచ్చదనమే కనిపిస్తుంది. మన ఉనికిని నిలబెట్టి, మనుగడ కల్పించేది పచ్చని చెట్లే భారత జాతీయ జెండాలో ఆకుపచ్చ రంగు పాడిపంటలకు సస్యశ్యామలానికి ప్రతీకగా గుర్తించారు.నవరత్నాలలో విలువైనది పచ్చ ఇది మనిషి జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను క్రమబద్ధీకరించే శక్తి ఉంది. ఆకుపచ్చ ఆక్టివిటీలో భాగంగా బాల అకాడమీ విద్యార్థుల ప్రతిభ పాటవాలకు స్వశక్తితో అభివృద్ధి పరచుకునేలా వారి శక్తి సామర్థ్యాలను వెలికి తీయడమే లక్ష్యంగా ప్రకృతి- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పచ్చని పాడిపంటలను సందర్శించి ఆనందించారనీ తెలియజేశారు.







# జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 28:
ప్రజల ఆరోగ్య సమస్యలకి స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా చికిత్స అందించడమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం. ఈ కార్యక్రమాన్ని 4వ వార్డు, పార్క్ రోడ్డు సచివాలయం నకు ఆత్మకూరు బస్టాండ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అక్టోబర్ 28వ తేది శనివారం నిర్వహించడం జరిగింది. 4వ వార్డు నుండి 561 మంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని, వారి యొక్క ఆరోగ్య సమస్యలను డాక్టర్లకు తెలియపరచి 170 మంది కంటి పరీక్షలను, 32 మంది గుండెకు సంబంధించిన పరీక్షలను చేయించుకొని నాణ్యమైన చికిత్సను మరియు మందులను ఉచితంగా పొందడం జరిగినది. ముఖ్యమంత్రి మరియు నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవి చంద్ర కిషోర్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా 4వ వార్డు కౌన్సిలర్ తబ్రెజ్ ప్రజల కొరకు వార్డు నుండి క్యాంప్ జరిగే ప్రదేశం వరకు వాహనాలను ఏర్పాటు చేసి వారు ఆరోగ్య సేవలు పొందడం కొరకు విశేష కృషిని చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ శ్రీ పోచా బ్రహ్మానంద రెడ్డి , ఎమ్మెల్సీ శ్రీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మాబున్నిసా, ఇతర ప్రజా నాయకులు పాల్గొని 4వ వార్డు నందు కౌన్సిలర్ యొక్క సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో కృషి చేసిన 4వ వార్డు సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు, మెప్మా విభాగానికి, యు పి హెచ్ సి డాక్టర్లకు, ఆస్పత్రి సిబ్బందికి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క అధికారులకు, పత్రిక విలేకరులకు మరియు ప్రజలకు సేవ చేయడానికి అవకాశం అందించిన ముఖ్యమంత్రి కి మరియు ఎమ్మెల్యే రవి చంద్ర కిషోర్ రెడ్డి కి ఈ సందర్భంగా 4వ వార్డు కౌన్సిలర్ తబ్రెజ్ ధన్యవాదాలు తెలిపారు.

# అనుమతులు లేని ప్రవేట్ ఆసుపత్రులపై తీవ్ర కఠిన చర్యలు తీసుకుంటాం.

**-హెచ్చరికలు జారీచేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. వెంకటరమణ**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 28:
జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని, అనుమతులు లేకుంటే సీజ్ చేస్తామని డీఎంహెచ్ఓ డా.వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో వైద్యాధికారులు మూడు బృందాలుగా ఏర్పడి పట్టణ ప్రాంతాలలో మూడు ఆసుపత్రులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన పిదప లోపాలు గుర్తించినట్లు వెల్లడైన నేపథ్యంలో సరైన అనుమతులు లేని ఆస్పత్రులను నిర్వహిస్తే సంబంధిత ఆస్పత్రి యాజమాన్యాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీ చేసిన ఆస్పత్రులలో పేషంట్ల నుండి ఫీజులు అధికంగా వసూలు చేయడం, ఆరోగ్యశ్రీ కార్డు అనుమతి వున్నా లేదని చెప్పి ఇబ్బందులకు గురి చేయడం, అనుమతి లేకుండా పిసిపిఎన్డిటి సెంటర్లు రన్ చేయడం లాంటివి గుర్తించి సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశామన్నారు. ప్రతి ఆసుపత్రి యాజమాన్యం ఏపీ సి ఈ ఎల్ మరియు పి సి పి ఎన్డిపి యాక్ట్ ప్రకారం అనుమతులు పొంది ఉండాలన్నారు. అనుమతులు లేని ఆసుపత్రులు వారం రోజుల్లో చట్ట ప్రకారం అనుమతులు పొందాలని లేనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతో పాటు రెండేళ్ల పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని డీఎంహెచ్వో వివరించారు. అలాగే ఆరోగ్యశ్రీకి సంబంధించి ఆరోగ్య మిత్రలు కూడా పేషంట్లకు సహకరించక, సక్రమంగా పనిచేయకపోతే వారికి కూడా నోటీసులు జారీ చేయడంతో పాటు తగు తీవ్ర కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల నుండి రోగులకు ఇబ్బందులు ఎదురైతే టోల్ ఫ్రీ 104 కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. అలాగే డీఎంహెచ్వో కార్యాలయం ఫోన్ 9440083104 మరియు ఆరోగ్యశ్రీ సంబంధించి 9642606049 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వొచ్చని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న పేషెంట్లు ఎవరికి ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని... డబ్బు చెల్లించాలని ఆస్పత్రులు ఒత్తిడి తీసుకువస్తే తమకు ఫిర్యాదు చేయాల్సిందిగా ఆయన సూచించారు. అనుమతులు లేకుండా అక్రమాలకు పాల్పడితే ఆస్పత్రి యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడే ప్రసక్తే లేదని డిఎంహెచ్ఓ వెంకటరమణ ఒక ప్రకటన స్పష్టం చేశారు.

## నంద్యాల పట్టణంలో వినికిడి సమస్యలకు కేర్ హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం ప్రత్యేక పరిష్కారం.

**-వినికిడి సమస్యలు మాటల్లో తడబాటు సమస్యలకు ప్రత్యేక చికిత్సలు.**

**-ఈ చికిత్స శిబిరం నందు వినికిడి మిషన్లు తక్కువ ధరలకే.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 28:
కందనవోలు న్యూస్ స్థానిక పట్టణ ప్రజలకు ఉచిత వినికిడి శిబిరాన్ని కేర్ హాస్పిటల్ నందు వినికిడి,మూగ, సమస్యలకు ప్రత్యేక పరిష్కారం చూపుతూ చెవిలో హోరు,మాటల్లో తడబాటు,ఆటిజం గల పిల్లలకు ప్రత్యేక పరిష్కారం చూపేందుకు నంద్యాల పట్టణంలో కేర్ స్పీచ్ అండ్ హియరింగ్ క్లినిక్ నందు అక్టోబర్ 30,31, సోమ మంగళవారాల్లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక చికిత్సలు చేయబడును, కేర్ రిహాబిలేషన్ సెంటర్ వీరభద్ర షాపింగ్ మాల్ ఆపోజిట్ సంజీవ్ నగర్ గేట్ నంద్యాల ఈ అవకాశాన్ని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వినికిడి మరియు మాటల వైద్య నిపుణులు రత్నకుమార్ తెలిపారు కేర్ స్పీచ్ అండ్ హియరింగ్ రిహాబిలేషన్ సెంటర్ నంద్యాల మొబైల్ నెంబర్ 8985546399 వారిని సంప్రదించాలని కోరారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన జిల్లా పోలీసులు.

**-ఇండియన్ రెడ్ క్రాస్,విజయ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో జిల్లా పోలీసు కార్యాలయంలో రక్త దాన శిబిరం ఏర్పాటు,220 మందికి పైగా రక్తదానం.**

**-రక్త దానం చెయ్యండి, చేపించండి ప్రాణాపాయ స్థితిలో వున్నవారికి ప్రాణం కాపాడండి.**

**- రక్తదానం చేసిన వారిని అభినందించి సర్టిఫికెట్ లు అందజేసిన జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 28:

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఎస్పీ కే. రఘువీర్ రెడ్డి సూచన మేరకు అక్టోబర్ 28న శనివారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "ఇండియన్ రెడ్ క్రాస్ నంద్యాల వారి సౌజన్యంతో ", రక్తదాన శిభిరం ఏర్పాటు చేసారు.రక్త దానం చెయ్యండి, చేపించండి ప్రాణాపాయ స్థితిలో వున్నవారికి ప్రాణం కాపాడండి అని నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ లలో, ఏఆర్ విభాగంలో విధులు నిర్వహించే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లాలోని పౌరులు, విధ్యార్థులు ,ఇతర ప్రజలు మొత్తం 220 మందికి పైగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని జిల్లా ఎస్పీ స్వయంగా అభినందించి పళ్ళు, ఫ్రూట్ జ్యూస్ ను అందజేసినారు, వారు చేసిన సమాజసేవకు గుర్తుగా వారికి సర్టిఫికెట్ లు అందజేసినారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటు అక్టోబర్ 31 వ తేది వరకు జిల్లాలో నిర్వహించే "పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో" భాగంగా నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం నందు ఆధ్వర్యంలో "ఇండియన్ రెడ్ క్రాస్ నంద్యాల వారి సౌజన్యంతో "పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. వీరు గవర్నమెంట్ హాస్పిటల్ వారికి 30%, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి ఉచితంగా రక్తం అందిస్తుంటారన్నారు. తల సేమియా వ్యాధి గ్రస్తులకు శరీరంలో ఎర్ర రక్త కణాల సంఖ్యను పెంచడానికి




ప్రతి 15 నుంచి 20 రోజులకు ఒకసారి తప్పనిసరిగా రక్తం ఎక్కిస్తూ ఉండాలన్నారు. తలసేమియాతో బాదపడుచున్న 80 మంది వీరి వద్ద రిజిస్టర్ కాబడి ఉన్నారని వారికి ప్రతి నెలకు 160 బ్లడ్ బ్యాగ్స్ ఇవ్వవలసి ఉంటుదన్నారు. మన దేశంలో రక్తపు నిల్వల కొరత ఉందని, మనం దానం చేసే ప్రతి ఒక్క "రక్తపు బిందువు" మరొకరికి ప్రాణం పొసే "అమృత బింధువు" అవుతుందన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ లు అందించడం జరిగిందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తం కొరత ఏర్పడకుండా రక్తదానం చేయుటకు మనం ముందుండాలని, రక్త దానం చెయ్యండి, చేపించండి ప్రాణాపాయ స్థితిలో వున్నవారికి ప్రాణం పొయ్యండని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. రక్తదానం విషయంలో అపోహలు పడవద్దని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చెయ్యటం మంచిదన్నారు.

రక్త దానం వలన కల్గే ప్రయోజనాలు

1)రక్తదానం చేసిన ప్రతిసారి ముగ్గురు బాదితుల ప్రాణాలు కాపాడినట్లే

2)తరచూ రక్తం ఇవ్వడం వలన కేన్సర్ ముప్పు




తప్పుతుంది.

3)సంవత్సరంలో ఒక్కసారైనా రక్తం ఇస్తే గుండె పూటు ముప్పు 88% తగ్గువచ్చు .

4)రక్తంలో ఉండే ఆదికశాతం ఇనుము వల్ల రక్తనాళాలు పూడిపోయు గుండె పూటు ముప్పు వస్తుంది.దానంతో ఇనుము నిల్వలు తగ్గుతాయి .తద్వారా కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది.

5)రక్తదానం చేయడంవల్ల ఎముకల మజ్జ కొత్త ఎర్ర రక్తకనాల ఉత్పత్తి చేస్తుంది.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.వెంకట రాముడు , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ జి.చంద్రబాబు, ఏ ఆర్ డిఎస్పి రంగముని ,నంద్యాల సబ్ డివిజన్ సీఐ లుమరియు ఎస్సై లు, ఆర్మ్డ్ రిజర్వ్ ఆర్ఎస్ఐ లు,మరియు ఆర్.ఎస్.ఐ లు,ఇండియన్ రెడ్ క్రాస్ నంద్యాల చైర్మన్ దస్తగిరి, వైస్ చైర్మన్ మారుతి కుమార్, జిల్లా కమిటి సభ్యులు ఉస్మాన్ బాషా , హెచ్డిఎఫ్సి బ్యాంక్ వారు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పై రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన వారందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు





# కావలి సోషల్ రిఫార్మర్స్ గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ యన్. ప్రభాకర్ నాయుడు

కావలి, అమరావతి జ్యోతి అక్టోబర్ 28బీ

కావలి సోషల్ రిఫార్మర్స్ కార్యాలయంలో శనివారం కమిటీ సమావేశం జరిగింది, ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఆమోదం ప్రకారం గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ యన్.ప్రభాకర్ నాయుడును నిర్ణయించటంజరిగింది.అదేవిధంగా లీగల్ అడ్వైజర్ గా అడ్వకేట్ ఐ.సాయి ప్రసాద్ (మెన్) ను కమిటీ నిర్ణయం తీసుకున్నారు.డాక్టర్ ఎన్. ప్రభాకర్ నాయుడును మరియు ఐ.సాయిప్రసాద్ ను కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని దుశ్శాలువాతో సత్కరించి కమిటీ లోనికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకోబడిన సీనియర్ వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ కావలి సోషల్ రిఫార్మర్స్ ముఖ్యముగా విద్యార్థులు,యువకులు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ఉండేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ప్రజలను చైతన్య వంతులను చేసేందుకు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు,విద్యావంతులు, పోలీసులతో అన్ని విధాలుగా అవగాహన కల్పిచాలని ఆయన సూచించారు,లీగల్ అడ్వైజర్ గా ఎన్నుకోబడిన అడ్వకేట్ నోటరీ ఐ.సాయి ప్రసాద్ మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న నేరాలు- ఘోరాలకు సంబధించిన చట్టాలపై పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ నేరాలకు సంబంధించిన మహిళా చట్టాలు,సైబర్ క్రైమ్ తదితర చట్టాల్లోని అంశాలపై పోలీసులు,న్యాయవాదుల పాత్రపై క్షుణ్ణంగా అవగాహన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కావలి సోషల్ రిఫార్మర్స్ కమిటీ డాక్టర్ చేవూరు చిన్న,మొఘల్ సలీమ్ బేగ్,దిలీప్ కుమార్ రాయపాటి,షేక్ ఖాదర్ భీ,దామ మధుసూధన్ రావు, షేక్ రఫీ అహ్మద్,నందిపాటి రమేష్,సోమిశెట్టి బ్రహ్మయ్య,వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ పై దాడినీ ఖండించిన వైసీపీ నాయకులు

కావలి, అక్టోబర్ 28:

కావలిలో ఆర్టీసీ డ్రైవర్ పై జరిగిన దాడి గురించి వైసిపి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు పందిట్టి కామరాజు ,గంధం ప్రసన్నాంజనేయులు, కనమర్లపూడివెంకటనారాయణ,దామి శెట్టి సుధీర్, పలువురు నాయకులు మాట్లాడుతూ శుక్రవారం నాడు కావలిలో ఆర్టీసీ డ్రైవర్ పై జరిగిన సంఘటన చాలా బాధాకరమని అన్నారు. దాడి చేసింది రౌడీ మూకలు అని, వైసిపి గుండాలు చేశారని టిడిపి నాయకులు అనటం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు తమ నాయకులు ప్రోత్సహించరని హితువు పలికారు, ఘటన జరిగిన వెంటనే స్పందించి న మా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి తక్షణమే దాడి చేసిన వారిని అరెస్టు చేయమని పోలీసులకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఎక్కడ ఏ సంఘటన జరిగిన వైసిపి నాయకులే చేశారంటూ టిడిపి బురద చల్లడం మంచి పద్ధతి కాదని మండిపడ్డారు. గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో అధికారులపై పేద ప్రజలపై దాడులు జరిగాయని ఇప్పటి ప్రభుత్వంలో ఎక్కడ ఏగొడవ జరిగిన వెంటనే స్పందించి నేరం చేసిన వారిని కఠినంగా శిక్ష పడేలాగా తమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేస్తున్నారని అన్నారు. పద్ధతులు మార్చుకొని వ్యవహరిస్తే మంచిదని హితవు పలికారు.

# ఆర్టీసీ డ్రైవర్ పై దాడి అమానుష ఘటన...

**కావలిలో వరుస దాడులు దేనికి సంకేతం...**
**దాడి చేసిన వారిని పోలీసులు 24 గంటలలో అరెస్ట్ చేయాలి..**
**.అఖిలపక్షం డిమాండ్.**

కావలి, అక్టోబర్ 28

ఆర్టీసీ డ్రైవర్ బి ఆర్ రాజాసింగ్ పై దాడి అమానుష ఘటన అని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి దాడులు కావలిలో రోజు రోజుకు పెచ్చుమీరుతున్నా పోలీసులు స్పందించటం లేదని అఖిలపక్షం నేతలు చింతాల వెంకట్రావు (కాంగ్రెస్)పసుపులేటి పెంచలయ్య (సిపియం)కరవది భాస్కర్ (సిపిఐ ఎం ల్ )బలిజేపల్లి వెంకటేశ్వర్లు (సిపిఐ)పొబ్బా సాయి విఠల్ (జనసేన)ఆరోపించారు. శనివారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మీడియా సమావేశం నిర్వహించరు. పోలీసులు దాడి చేసిన వారిని రాజకీయ నాయుకులు ఒత్తిళ్ల కు లొంగకుండా వారిని కటినంగా శిక్షించాలి అని తెలిపారు.

# డ్రైవర్ బి ఆర్ సింగ్ కు మద్దతుగా ఆర్టీసీ ఉద్యగులు నిరసన, అధికారులకు వినతి

కావలి, అక్టోబర్ 28బీ

నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలి పట్టణంలో చాపల మార్కెట్ వద్ద బెంగళూరు నుండి విజయవాడకు వెళు తున్న ఆర్టీసీ బస్సుకి అడ్డంగా ఉన్న వాహనాలు దారి ఇవ్వాలని ఆర్టీసీ బస్సు డ్రైవర్ బి ఆర్ సింగ్ హారనుకొట్టడంతో కారులో ఉన్న రౌడీ మూక అతను పై దాడికి ప్రయత్నించగా అక్కడ ఉన్నవారు సర్ది చెప్పి పంపించి వేశారు అంతటితో ఆగని రౌడీ మూక కావలి రూరల్ మండలం మద్దూరు పాడు వద్దకు బస్సు వెళ్లేసరికి ఆర్టీసీ బస్సును అడ్డగించి డ్రైవర్ ని కిందకి లాగి విచక్షణారహితంగా కడుపులో తన్నుతూ అతి దారుణంగా అతని మీద దాడికి తెగబడ్డారు ఈ దాడిలో ఈ రౌడీతోపాటు ఒక ప్రభుత్వ ఉద్యోగి కూడా ఉన్నారు. ఈ ప్రభుత్వ ఉద్యోగిని కాపాడడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు.తమ ఆర్టీసీ డ్రైవర్ కార్మికుడికి జరిగిన దారుణానికి నిరసనగా కావలిలో ఆర్టీసీ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం కావలి డిఎస్పి ఎం. వెంకటరమణ కు వినతిపత్రం అందజేసి నిందితులను కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో రాష్ట్రస్థాయిలో ఉద్యమిస్తామని యూనియన్ నాయకులుహెచ్చరించారు. అనంతరం ఆర్డీవో శీన నాయక్ కి వినతి పత్రంఅందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు. ఇలాంటి అల్లరి మూకలను వెంటనే అరెస్ట్ చేసి శాంతి భద్రతలు కాపాడాలి అని అధికారులు కు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చెప్పడం జరిగింది, అలాగే టిడిపి ఇంచార్జీ మాలేపటి సుబ్బానాయుడు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పట్టణం లో పలు స్వచ్ఛంద సంస్థలు,ప్రతి పక్ష నేత లు తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

# మలకొండ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆదాయం 892825 రూపాయలు




వలేటివారిపాలెం అమరావతి జ్యోతి అక్టోబర్ 28వలేటివారిపాలెం మండల పరిధిలోని మాలకొండ పుణ్యక్షేత్రంలో కొలువుతీరి భక్తుల పాలిట కొంగుబంగా రంగా విరాజిల్లుతున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకునేందుకురాష్ట్ర నలుమూలల నుంచి వస్తున్న భక్తుల ద్వారా రూపాయల ఆదాయంలో లభించినట్లు దేవస్థానం పర్యవేక్షణ అధికారి కేబి శ్రీనివాసరావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అష్టోత్తరం ద్వారా8350 కుంకుమార్చన ద్వారా26240వివాహములు ద్వారా11000రూపాయలు భక్తులు సమర్పించిన తలనీలాల ద్వారా41900రూపాయలు వాహన పూజల ద్వారా 6080రూపాయలు ప్రత్యేక దర్శనాలు ద్వారా274300 రూపాయలు స్థల పురాణం ద్వారా800రూపాయలు రూము అద్దెలు ద్వారా 33960రూపాయలు కవర్లు ద్వారా 6000లడ్డు ప్రసాదం ద్వారా 195245రూపాయలు అన్నదానము ద్వారా 264234రూపాయలు విరాళాల ద్వారా24716 రూపాయలు ఆదాయం 892825లభించినట్లు దేవస్థానం పర్యవేక్షణ అధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు

# సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్స

కావలి, అమరావతి జ్యోతి అక్టోబర్ 28

కావలి సబ్ జైల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహి0చడం జరిగింది,ఈ సదస్సకు ముఖ్యఅతిధిగా కావలి మండల లోక్ అదాలత్ ఆధ్యర్యంలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కుమారి. ఆర్.వరలక్షి ముఖ్య అతిథి లు గా హాజరై అక్కడ వున్న ఖైదీలకు కొన్ని చట్టాలను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి మంచిగా మెలగాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ఐ.సాయిప్రసాద్ ,జైలు సూపరింటెండెంట్ చిన సుబ్బయ్య , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 28న అమృత్ కలశ్ యాత్ర

వలేటివారిపాలెం అక్టోబర్

వలేటి వారి పాలెం మండలంలో పోలినేనిపాలెం పంచాయతీ సెక్రెటరీ ఉట్లపల్లి వెంకటేశ్వర్ల పవిత్ర మట్టి బియ్యాన్ని రాష్ట్ర రాజధానికి తీసుకొని వెళ్లారు భూమి- నా దేశం ప్రచారంలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి దేశ రాజధాని ఢిల్లీకి ఈ నెల 28న అమృత్ కలశ్ యాత్ర ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన దరో వీరులు, వీరనారీమణులకు నివాళులర్పిస్తూ, వారి త్యాగాలను స్మరిం కుంటు దేశ రాజధాని ఢిల్లీలో స్మారక శిలాఫలకాలు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ ఆగస్టు 9వ తేదీన నా భూమి- నా దేశం కార్యక్రమానికి పిలుపునిచ్చింది. దులో భాగంగా ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు దేశంలోని మారుము గ్రామాలు, పట్టణాల నుంచి పవిత్ర మట్టి, బియ్యంను రాష్ట్ర రాజధానులకు నెల 22 నుంచి 27వ తేదీ లోపుగా తరలిస్తారు. అక్కడ నుంచి ఈ నెల 28 స చి 30వ తేదీ లోపు వాటిని దేశ రాజధాని ఢిల్లీకి రవాణా చేయనున్నారు. అందు భాగంగానే ఆంధ్రప్రదేశ్లోని విజయవాడ నుంచి, తెలంగాణాలోని సికిం బాద్ నుంచి ఈ నెల 28న వారి కోసం ప్రత్యేక రైళ్లు నడపనున్నారు.




# రైతు భరోసా కేంద్రంలో ఖరీఫ్ సీజన్ వేసిన పంట పొందుపరచడం జరుగుతుంది

వలేటివారిపాలెం అమరావతి జ్యోతి అక్టోబర్ 28వలేటివారిపాలెంమండలంలోని శామీర్ పాలెం రైతు భరోసా కేంద్రంలో ఖరీఫ్ 2023 సీజన్ లో వేసిన పంటలకు ఈ పంట నమోదు చేసుకొన్న రైతుల పేర్లను సామాజిక తనిఖీ కొరకు ముసాయిదా జాబితాను రైతులకు గ్రామ వ్యవసాయ సహాయకుడు ఈ.సురేష్ ప్రదర్శించటం చేయటం జరిగినది, ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయాధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ విచ్చేసి,,రైతులందరూ ఖరీఫ్ సీజన్లో వేసిన పంటలు, సర్వే నంబర్, ఖాతా నెంబరు,విస్తీర్ణం, పంట సాగు విధానం అన్నింటినీ పొందుపరచడం జరిగినది రైతులు అన్ని సరిచూసుకుని ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే ఈ నెల 29తేదీ లోపల తెలియజేయాలని కోరారు అలాగే జాబితాలోని అన్ని పేర్లను గ్రామ వ్యవసాయ సహాయకుడు ఈ . సురేష్ చదివి వినిపించారు, ఇలాగే మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించడం జరిగిందని తెలిపారు,తుది జాబితాను నవంబర్ 1వ తేదీన ప్రదర్శిస్తామని తెలిపారు, ఈ పంట నమోదు ఆధారంగా రాబోయే రోజుల్లో పంట అమ్ముకోవడం, పంట నష్ట పరిహారం, పంటల భీమా సౌకర్యం వుంటుందని మండల వ్యవసాయాధికారి తెలియజేశారు,పై కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు



# తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకండి

## - జగన్ మోసపు మాటలు నమ్మొద్దు





కందుకూరు,
చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు, బాబుతో నేను కార్యక్రమాన్ని కందుకూరు మండలం పందలపాడు గ్రామంలో శనివారం రాత్రి నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచారు.
చివరిగా స్థానిక చర్చి వద్ద జరిగిన ప్రజావేదికలో నాగేశ్వరరావు మాట్లాడుతూ, అనేక రకాల హామీలతో జనాల చేత ఓట్లు వేయించుకుని, ఎన్నికలయ్యాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ముఖ్యంగా ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసి, పేదలకు ఎలాంటి రుణాలు అందకుండా చేశారని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎంతో మందికి వాహనాలు, రుణాలు అందించడంతోపాటు డప్పు కళాకారులకు పింఛన్లు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా ఎదగకూడదన్నట్లుగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని, కేవలం డబ్బులు బ్యాంకు ఎకౌంట్లో జమ చేసినంత మాత్రాన వారి జీవితాలు మారబోవన్న సత్యాన్ని గ్రహించాలని అన్నారు. ఇప్పటికే రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, యువతను మత్తు పదార్థాలకు బానిసలు చేశారని, రాజధాని లేని రాష్ట్రంగా మార్చేశారని నాగేశ్వరరావు విమర్శించారు. ప్రజలు ఈ వాస్తవాన్ని గ్రహించి జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దివి శివరాం మాట్లాడుతూ ప్రజలను కన్నబిడ్డల్లాగా చంద్రబాబు చూసినట్లుగా మరెవరూ చూడరన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేయడంలోనూ, వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా అవకాశాలు కల్పించడంలోనూ చంద్రబాబు నాయుడు ముందంజలో ఉంటారని తెలిపారు. గత ప్రభుత్వంలో లోకేష్ మంత్రిగా ఉన్నప్పుడు వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్లు అత్యధికంగా ఏర్పాటు చేశారని శివరాం గుర్తు చేశారు. ఈసారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని, కందుకూరులోనూ పార్టీ గెలుపుకు మద్దతు తెలపాలని ఆయన కోరారు.



# మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి ఆదర్శం ....

అక్టోబర్ 28:
జాతీయ కాంగ్రెస్ %ఖఖజ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు, మాట్లాడుతూ...
జోగులాంబ గద్వాల జిల్లా ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పట్టణంలోని నల్లకుంట వాల్మీకి మహర్షి భవనంలోని వాల్మీకి విగ్రహాన్నికి జాతీయ కాంగ్రెస్ %ఖఖజ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు,
మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరు అని నిరూపించింది వాల్మీకి మహర్షి అని రవి నాయుడు గుర్తు చేశారు. వాల్మీకి మహర్షి జీవితం మానవులకు ఆదర్శప్రాయమని, ఆయన జీవితాన్ని ముందు తరాలకు తెలియజేయాలని సూచించారు.కృషి ఉంటే మనుషులు మహర్షులవుతారని, వాల్మీకి మహర్షి చరిత్ర ఇందుకు నిలువెత్తు నిదర్శనమని వివరించారు. కుటుంబ పోషణ కోసం వేట గాడుగా ఉన్న వాల్మీకి దొంగగా మారి దారి దోపిడీలు చేశారని, ఆ తర్వాత నారద మహా ముని దివ్యోపదేశంతో కొన్ని సంవత్సరాలుగా ధ్యానంలో ఉన్నారన్నారు. ఆ తర్వాత రామాయణ కావ్యాన్ని రచించారని చెప్పారు.సమతా సమాజాన్ని రూపుమాపేందుకు వాల్మీకి చూపిన మార్గాన్ని, ఉన్నత ఆశయాలను ప్రజలు అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేశవరం మాజీ సర్పంచ్ కృష్ణ,రియల్ ఎస్టేట్ ఉరుకుందు,నరసింహులు,అమరవాయి లక్ష్మణ్,%ఖఖజ% గట్టు మండల అధ్యక్షుడు గొర్లఖాన్ దొడ్డి వీరేశ్ గౌడ్,మనోహర్, రఘు రెడ్డి, మరియు రావన్న అనుచరులు తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల పట్టణంలోని దేవనగర్ లో వున్న వాల్మీకి మహర్షి దేవాలయం నందు "శ్రీ వాల్మీకి జయంతి"



అక్టోబర్ 28:-
వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసిన నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ %మీూా% భూమా బ్రహ్మానంద రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు మినిగే లక్ష్మయ్య,వెంకట నాయుడు,కాశన్న,రవీంద్ర,వెంకటేస్వర్లు,మహేష్ నాయుడు,పరమేష్, చందు,సుధర్ మరియు 27 వార్డ్ కౌన్సిలర్ జైనబీ,%వీచీజ% ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి,26 వార్డ్ పల్లె సుబ్బయ్య,గురునాథ్ రెడ్డి,కొమ్మ హరి,చిలకల సుబ్బారాయుడు,వాల్మీకి బంధువులు,యువకులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమం




అక్టోబర్ 28:-
శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆదేశాల మేరకు 9వ వార్డ్ లింగిశెట్టిపాలెం లో మాజీ వైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ... సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి అత్యుత్తమ వైద్యం అందించడమే లక్ష్యంగా "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమంనీ చేపట్టారని పేర్కొన్నారు. ప్రజలందరికి వారి ఇంటి వద్దకే వెళ్లి ఉచిత వైద్య పరీక్షలు చేయించి వారికి ఉచితంగా మందులు అందిస్తుంది జగనన్న ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# కుప్పంలో ఎమ్మెల్సీ భరత్ ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని దుర్గా భరత్ గడపగడప పర్వటన

రామకుప్పం అక్టోబర్ 28.
రామకుప్పం మండల పరిధిలోని రామాపురం తండా వీర్నమల పంచాయతీ కుల్లగానురు యామనపల్లి గ్రామాల్లోకుప్పం నియోజక వర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్సీ భరత్ అను గెలిపించాలని.ప్రజల్లో భరత్ సతీమణి దుర్గ భారత్ దీపావళి పండుగ.గాను పసుపు కుంకుమ చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ ఆశీర్వదించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు ఆసరా అమ్మ ఒడి, వైఎస్ఆర్ బీమా,చేతి వృత్తి వారికి ఆర్థిక సాయం ,విద్యా కానుక వైయస్సార్ ఆసరా తదితర సంక్షేమాలను అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిని మరియు వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క ఇంటికి లక్ష రూపాయలు నుండి 5 లక్షల వరకు లబ్ధి పొందాలని ఇలాంటి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో గెలిపించుకునే బాధ్యత మనమందరం తీసుకోవాలని దుర్గా భరత్ వివరించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాబు రెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎక్స్ ఏ ఎం సి చైర్మన్ లలిత మురుగేష్ ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి సర్పంచ్ చిన్నరాజు నాయక్ ఎంపీటీసీ రవి నాయక్ ఎంపీటీసీ వెంకటరమణ మండల మహిళా అధ్యక్షురాలు మునెమ్మ పడవట్ మునుస్వామి శివకుమార్ శివనేష్ మునిరత్నం మరియు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు



# మా స్కూల్లో పాఠాలు వేరే ఉన్నాయి వైసీపీ నాయకులారా జాగ్రత్త

### - వాటిని బయటకు తీసే వరకు తెచ్చుకోవద్దు - పార్టీ కష్టకాలంలో ధైర్యంగా నిలబడ్డ వారి పేర్లు రాసి పెట్టుకున్నా వారికి న్యాయం చేసిన తరువాత మిగిలిన వాటికి ప్రాధాన్యం - మీ పై నమ్మకంతో బాధ్యతలు అప్పజెబుతున్నా నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు

, అక్టోబర్ 28:-
ధర్మవరం నియోజకవర్గంలో కొందరు వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని.. అదే విధంగా దాడులు చేయడం, చెట్లు నరకడం, బోర్లు పూడ్చడం వంటివి చేస్తున్నారని నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ స్కూల్లో మీకు ఇలాంటి పాఠాలే చెప్పి ఉంటారని.. కానీ మా స్కూల్లో కూడా వేరే పాఠాలు చెప్పారని.. వాటిని బయటకు తీసేంత వరకు తెచ్చుకోవద్దని శ్రీరామ్ వార్నింగ్ ఇచ్చారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో ఆయన పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో పార్టీ ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నది నాయకులకు, క్యాడర్ కు దిశా నిర్దేశ్యం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో ఆయన ఎప్పుడు బయటకు వస్తారని ఆశగా ఎదురు చూడటం.. ఆయనకు ఇలా జరిగిందనే ఆవేదనతో ఉన్నారన్నారు. కానీ ఇక నుంచి అలాంటి ఆందోళన, బాధ నుంచి బయటకు రావాలని.. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. కానీ అప్పటి వరకు మనం గ్రామ స్థాయి నుంచే పార్టీ కార్యక్రమాలను బలంగా చేపట్టి.. చంద్రబాబులో మరింత ఉత్సాహం తీసుకొచ్చే విధంగా పనిచేయాలన్నారు. ఆయన జైలు నుంచి వచ్చిన తరువాత నేరుగా ముఖ్యమంత్రి అయ్యే విధంగా మనం మార్గం సుగమం చేయాలన్నారు. ఇందులో



గ్రామ స్థాయి నుంచి సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఏ కుటుంబానికి ఎంత లబ్ధి జరుగుతుందన్నది లెక్కలతో సహా వివరించాలన్నారు. మీ పై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పజెబుతున్నానని.. ఆ నమ్మకాన్ని వమ్ము చేయవద్దన్నారు.ప్రతి ఒక్కరూ ప్రతి రోజు 10ఇళ్ల వద్దకు వెళ్లాలన్నారు. ఇలా నవంబర్ 1 నుంచి డిసెంబర్ 15వరకు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి మన ప్రభుత్వం వస్తే జరిగే మంచి గురించి వివరిస్తూ.. చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి ప్రజలకు మరింత వివరంగా చెప్పాలన్నారు. ఎన్నికలకు ఇక నాలుగు నెలలే ఉందని.. ప్రతి కార్యకర్త దీనిని గురించి పార్టీ కోసం పని చేయాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. మరోవైపు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కొందరు నాయకులు ప్రాణాలకు తెగించి నిలబడ్డారని.. అలాంటి వ్యక్తుల లీస్ట్ నేను రాసి పెట్టుకున్నానని వారికి న్యాయం చేసిన తరువాతనే మిగిలిన వాటి గురించి ఆలోచిస్తానన్నారు. వైసీపీ నాయకులు ఒక్కటే గుర్తు పెట్టుకోవాలని.. రాష్ట్రానికి ఎంతో మంచి చేసిన చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తులను జైలుకు పంపించినప్పుడు భవిష్యత్ లో మీ పరిస్థితి ఏంటన్నది ఊహించుకోవాలన్నారు. ముఖ్యంగా ధర్మవరంలో అరాచకాలు చేస్తున్న వారు... రానున్న రోజుల్లో ఎలాంటి పరిస్థితులు వస్తాయో ఊహించి మసులుకోవాలన్నారు..